విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,


# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 14 జూలై 2026


# ప్రెస్ క్లబ్ పరిరక్షణ కోసం.....
# 2వ రోజు జర్నలిస్టుల వినూత్న నిరసన

- దిష్టిబొమ్మకు ఆక్సిజన్, సిలైన్ ఎక్కించి అర్ధనాదాలు
- కలెక్టర్ స్పందించాలంటూ వేడుకోలు
- దీక్షలకు మద్దతుగా తరలివస్తున్న ప్రజా, కుల, విద్యార్థి, సీనియర్ పాత్రికేయులు
- నేడు ఉధృత ఆందోళనలకు భవిష్యత్ కార్యాచరణ




అనంతపురం, జులై 13 (అనంత ప్రభ)
అనంతపురం ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలంటూ పలువురు యువ, సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. రిలే దీక్షలో.. చెరుకూరి రామాంజనేయులు, రామ్మూర్తి, కుంచెపు భాస్కర్, సీ.హరికృష్ణ, వై. కుళ్ళాయప్ప, షాకిర్, రామకృష్ణ, కుంచెపు రవి, పరందామ, మూర్తి తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ పట్ల తాత్సరం వహిస్తున్న కమిటీ సభ్యులకు కనువిప్పు కలిగేలా.. ఓ దిష్టిబొమ్మకు ప్రెస్ క్లబ్ నామకరణ చేసి మంచంపై పండుకోబెట్టి.. సెలైన్, ఆక్సిజన్ పెట్టి మరి ప్రెస్ క్లబ్ పరిస్థితిని వర్ణించారు. ఎన్నికలు జరగని కారణంగా ప్రెస్ క్లబ్ కు నిజమైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు లేరని, తద్వారా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కుంటు పడడమే కాకుండా, ఆపద సమయంలో ఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఫలాలు అందక దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇచ్చిన అవకాశాన్ని వమ్ము కాకుండా కమిటీ సభ్యులు డీసీఎంఎస్ అధికారుల సహకారంతో తక్షణం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు సహకరించని, రిలే దీక్షలకు మద్దతు ఇవ్వని సంఘాలతోను, కమిటీ సభ్యులతోను ఇక తాడోపేడో తేల్చుకుంటామని సూచనప్రాయంగా తెలియజేశారు. హడ్ హక్ కమిటీలోని కొందరు ఎన్నికల పట్ల తమకు ఆసక్తి లేదని చెబుతున్నప్పటికీ వారి వారి తాత్కాలిక పదవులకు రిజైన్ చేయని కారణంగా ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. హడ్ హక్ కమిటీ కి సంబంధించిన సమావేశాల్లో వరుసగా మూడు మీటింగులకు రాని వారిని స్వచ్ఛందంగా తొలగించే వెసులుబాటు ఉన్నప్పటికీ,మూడింటిలో ఒకదానికి హాజరై తమ నిర్ణయం చెప్పకుండా వెళ్ళిపోతున్న వారు కూడా లేకపోలేదని విమర్శించారు. ఇప్పటికైనా వారి వారి వైఖరిని ఈ రిలే దీక్షలో స్పష్టంగా తెలియజేసి, ఎన్నికల పట్ల ఆసక్తి లేకపోతే కమిటీకి స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని రిలే దీక్షలో కూర్చున్న ఆందోళనకారులు డిమాండ్ చేశారు. మూడవ రోజు మంగళవారం కూడా ప్రెస్ క్లబ్ ఎదుట రిలే దీక్ష జరుగుతుందని, ఎన్నికల నిర్వహణ పట్ల స్పష్టత ఇవ్వని, దాపరికం చేష్టలు చేస్తున్న కమిటీ సభ్యుల దిష్టిబొమ్మలను కాల్చి వారి ఇంటి వద్ద ఆందోళన చేసేందుకు కూడా వెనకడుగు వేయమని స్పష్టంగా దీక్షలో కూర్చున్న పలువురు జర్నలిస్టులు తెలియజేశారు.
దీక్షకు మద్దతు తెలిపిన వారిలో.. సీనియర్ పాత్రికేయులు ఆజాద్, ప్రముఖ న్యాయవాది సాకే నరేష్, బీసీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు, ఏఐఎస్ఎఫ్ కుల్లాయి స్వామి, బీసీ వై పార్టీ నాయకులు బీసీ సురేష్ యాదవ్, బుక్కరాయసముద్రం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, రిటైర్డ్ మున్సిపల్ ఉద్యోగి ఏసీబీ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ప్రాణదాతగా సీఎంఆర్ఎఫ్



ధర్మవరం, జూలై 13 (అనంత ప్రభ)
పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారని హరీష్ బాబు అన్నారు.
శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం రామస్వామి తండాకు చెందిన శ్రీమతి పెద్దిరెడ్డి సుధమ్మ, తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైద్యుల నిర్ధారణ ప్రకారం ఆమె గుండె, ఊపిరితిత్తుల పనితీరుతో పాటు రక్తప్రసరణకు సంబంధించిన తీవ్రమైన సమస్యలతో బాధపడుతుండగా, ప్రత్యేక వైద్య చికిత్సతో పాటు దీర్ఘకాలికంగా అవసరమయ్యే మందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యులు ఆమె చికిత్సకు సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తూ ఎస్టిమేషన్ సర్టిఫికేట్ జారీ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో చికిత్స కొనసాగించడం భారంగా మారింది. ఈ విషయం మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి గారి సిఫారసు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేసింది. ఈ నిధుల ద్వారా సుధమ్మ కి అవసరమైన వైద్య చికిత్స మరియు అవసరమైన మందులు అందుబాటులోకి రానున్నాయి. సోమవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు బాధిత కుటుంబ సభ్యులకు, మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి తరపున సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం పేదల వైద్యానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హరీష్ బాబు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు వైద్యానికి అడ్డంకి కాకూడదనే సంకల్పంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు నిరంతరం పనిచేస్తున్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సుధమ్మ, ఆరోగ్య పరిస్థితిని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, అత్యంత వేగంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించడం ఆయన ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. బాధిత కుటుంబం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం, మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటారు అని తెలిపారు. ఈ సందర్భంగా సుధమ్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. క్లిష్ట పరిస్థితిలో తమకు అండగా నిలిచి, త్వరితగతిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య సహాయం అందించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి





యాడి,కి జూలై 13 (అనంత ప్రభ)
యాడికి మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి నేడు మంగళవారం (జూలై 14) తుది గడువు కావడంతో, ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకున్న వారు వాటిని సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. అలాగే బీఎల్ఏలు కూడా బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించి ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, పరిమి శ్రీహరి, వైసీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, బీజేపీ మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్, సీపీఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, మోహన్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కూడేరు గ్రామ రెవెన్యూ నందు 16న రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్



కూడేరు, జులై 13 (అనంత ప్రభ)
కూడేరు గ్రామ రెవెన్యూ నందు రైతులకు సంబంధించి రీసర్వే 16-7-2026 గురువారం నాటికి ఈ క్రింద తెలుపబడిన సర్వే నంబర్లకు సర్వే టీమ్స్ హాజరు అయి సర్వే నిర్వహించడం జరుగుతుందని రిసర్వ్ డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ తెలిపారు.
సర్వే టీం -1
389,407,413.
సర్వే టీం -2 450,451,452,575 సర్వే నంబర్ కు గ్రౌండ్ ట్రూతింగ్ జరుగుతుంది. కావున ఈ సర్వే నంబర్లకు సంబంధించిన రైతులు వారి పొలాల వద్దకు వచ్చి హద్దులు చూపించవలసినదిగా కోరడమైనది. రైతులు అందరు పొలం వద్దకు వచ్చినప్పుడు
గ్రామ సర్వే టీమ్ కు కచ్చితంగా ఈ క్రింది డాక్యుమెంట్స్ అంద చేయాలి. 1) పట్టాదారు పాసుపుస్తకాలు నకలూ
2) అసైన్మెంట్ ఐ. పట్టా నకలు
3) భూమికి సంభందించి ఏవైనా రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకులు
4) మీ ఫోటో
5) మీ ఆధార్ కార్డు
6) మీ ఫోన్ నెంబర్
7) మీ కులం వివరాలు
8) ఒకవేళ మీ భూమి చుక్కలు భూమీ ఐ ఉండి గతంలో ఎన్‌ఓసి వచ్చి ఉంటే వాటి నకలు, ఎన్ ఓ సి రాకుంటే ఆర్ హెచ్ , ఈసీ (1956 నుండీ 2025), రిజిస్టర్ డాక్యుమెంట్స్ నకలు కచ్చితంగా ఇవ్వాలి.
9) ఒకవేళ పట్టాదారు మరణించిన, వారి యొక్క మరణ ధృవీకరణ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వాలని రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ తెలిపారు

## గిరిజన గురుకులం రెసిడెన్షియల్ పాఠశాలలో (గొల్లలదొడ్డి) జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలి



అనంతపురం, జూలై 13 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలోని గిరిజన గురుకులం రెసిడెన్షియల్ పాఠశాల లో ప్రిన్సిపల్ గా పని చేసినటువంటి విజయ్ కుమార్ చేసినటువంటి అవినీతి అక్రమాలపై తక్షణం విచారణ జరిపించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సోమవారం పెన్నార్ భవనంలోని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు గారికి వినతి పత్రం సమర్పించిన శివకుమార్ నాయక్ +ూూ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం మరియు మల్లికార్జున నాయక్ ఊూూ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన ప్రజా సంక్షేమ సంఘం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు కల్పించవలసినటువంటి మౌలిక సదుపాయాల్లో పెద్ద ఎత్తున చేతివాటం ప్రదర్శిస్తూ స్కూల్లో ఇచ్చినటువంటి ప్రొజెక్టర్లు మరియు నిత్యవసర సరుకులు అలాగే విద్యార్థులు తరగతుల్లో ఉపయోగించే ఫ్యాన్లు ,ట్యూబ్లైట్లు ,బిదుప్పట్లు బెంచ్ లు అన్ని అమ్ముకున్న ఘనత ప్రిన్సిపల్ విజయ్ కుమార్ కే చెందిందని ముఖ్యంగా ఎవరైనా గిరిజన విద్యార్థులు పదో తరగతి పాస్ అయి టీసీలు తీసుకెళ్లే సమయంలో వారి వద్ద నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి అలా ఇవ్వని విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా డబ్బులు ఇస్తేనే తీసి ఇస్తాను అని బెదిరించిన ఘనత విజయ్ కుమార్ దే మొన్నటి కి మొన్న సేవాఘడ్ ట్రస్ట్ వారు గిరిజన విద్యార్థులకు అందజేయమని చెప్పి దుస్తులు కుట్టించుకోవడానికి క్లాత్ ఇస్తే ఆ దు-స్తులు కూడా విద్యార్థులకు అందజేయకుండా తనకు చెందిన హిందూపూర్ లోని ఒక ప్రైవేటు పాఠశాలకు తరలించాలని అక్కడ విద్యార్థులకు ఆ క్లాత్ ను ఇవ్వాలని చూశారని గతంలో కూడా గిరిజన విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడి వారి తల్లితండ్రులను దూషించిన సంఘటన జరిగిందని వీటిని అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఆయన చేసిన అవినీతి అక్రమాలపై తక్షణం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## ఐసిడిఎస్ నూతన పిడి సాజిదా బేగం కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు ఇమామ్



అనంతపురం, జులై 13 (అనంత ప్రభ)
అనంతపురం అనంతపురం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) పథక సంచాలకురాలిగా (పీడీ) ఎస్. సాజిదా బేగం ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా సోమవారం ఉదయం అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి మర్యాద పూర్వకంగా ఆమెను స్థానిక ఐసిడిఎస్ జిల్లా కార్యాలయంలో నేరుగా కలసి శాలువా, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతపురం జిల్లాలో మహిళలు, గర్భిణీలు మరియు చిన్న పిల్లల సంక్షేమం కోసం ఉద్దేశించిన ఐసీడీఎస్ (అంగన్‌వాడీ) పథకాలు మరింత సమర్థవంతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని అశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నిత్యం మహిళల పై, మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాత్యాలను, ఆగడాలను అరికట్టాలని ఆయన కోరారు. ఈమె తాడిపత్రి ప్రాజెక్టు సీడీపీఓగా పని చేస్తూ ఇటీవల పదోన్నతిపై పీడీగా నియమితులయ్యారు. షాజిదాబేగం కదిరి ప్రాజెక్టుల్లో సుదీర్ఘ కాలంపాటు సీడీపీఓగా పనిచేశారు. జిల్లాంతటా ఆమెకు సుపరిచితమే. కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఆమెకు పలువురు పుష్పగుచ్ఛాలు అంద జేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్షాద్, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 14- 7- 2026 TUESDAYqxp_Layout 1 14-07-2026 08:44 AM Page 2



## వినూత్న నిరసనతో ఫీల్డ్ అసిస్టెంట్ ఆందోళన



యాడికి, జూలై 13 (అనంత ప్రభ)

యాడికి మండలం నిట్టూరు గ్రామ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట అర్ధనగ్నంగా నిరసన చేపట్టాడు. ఉద్దేశపూర్వకంగానే గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించకుండా చేసి, తన పనితీరును డీ గ్రేడ్‌లోకి నెట్టారని ఆయన ఆరోపించారు. ఎంపీడీవో, ఏపీవోలు స్థానిక నాయకులతో కుమ్మక్కై తనను విధుల నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని, తన కుటుంబాన్ని రోడ్డున పడే పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్న రంగస్వామి జిల్లా ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని కోరారు. దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు స్పందించి తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు

## వరుణుడి కరుణకు మూడు రోజుల భజన కీర్తనలు



యాడికి జూలై 13 (అనంత ప్రభ)

యాడికి మండలంలో సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు భజన కీర్తనలు నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో సమావేశమైన గ్రామ పెద్దలు తీర్మానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన కీర్తనల్లో పాల్గొనలాని, గ్రామ శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు

## బోదకాలు బాధితులకు ఉచిత కిట్ పంపిణీ



యాడికి జులై 13 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు సోమవారం రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, బోదకాలు (ఫైలేరియా) బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సహాయ కిట్లను పంపిణీ చేశారు. భోగాలకట్టకు చెందిన కుమ్మెత లక్ష్మీదేవి, కొట్టాలపల్లెకు చెందిన పేరం లక్ష్మీదేవికి ఏడు రకాల వస్తువులతో కూడిన కిట్లు అందజేశారు. అనంతరం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పీహెచ్‌సీ ల్యాబ్‌ను పరిశీలించి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, గ్రామాల నుంచి వచ్చే రక్తపూత నమూనాలను సకాలంలో పరీక్షించి వారం రోజుల్లోపు ఫలితాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ గంగాదేవి, ఉమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ సాయిలత, మేల్ హెల్త్ అసిస్టెంట్ మైనుద్దీన్ పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ రాయలచెరువు నూతన అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి




యాడికి, జులై 13(అనంత ప్రభ)

లయన్స్ క్లబ్ రాయలచెరువు నూతన కార్యవర్గం ఆదివారం ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి, కార్యదర్శిగా శేషానంద రెడ్డి, కోశాధికారిగా రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేపడతామని తెలిపారు. విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ లయన్స్ క్లబ్‌ను ఆదర్శ సంస్థగా తీర్చిదిద్దేందుకు సభ్యులందరి సహకారంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు

## మాసశివరాత్రి సందర్భంగా శ్రీ సంగమేశ్వర స్వామి దర్శించుకున్న సిఐ రాజు





కూడేరు, జూలై 13 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి వారికి మాస శివరాత్రి ని పురస్కరించుకుని కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు సోమవారం రోజు ఆలయంలో నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. శతాబ్దకాలము తర్వాత వచ్చిన మాస శివరాత్రి స్వామివారికి విశిష్టమైన దినం కావడంతో శ్రీ పార్వతి పరమేశ్వరలకు పాలాభిషేకం పంచామృత అభిషేకం, అలంకరణ, అర్చన మహా-నైవేద్యం , మహామంగళహారతి, మరియు కుజదోష కాలసర్పదోష, నక్షత్రదోష , శనిదోషం నివారణ కొరకు ఆరుద్రనక్షత్రం,ప్రదోషకాలం నందు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే ఏలినాటి శని , పెళ్లి కాని వారు ఈ అభిషేకాల యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడమైనది.

## సర్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్






కూడేరు, జులై 13 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని తహశీల్దారు మోహన్ కుమార్ అధ్యక్షతన మండల వ్యాప్తంగా సాగుతున్న సాగుతున్న సర్ కార్యక్రమం సర్వే శాతాన్ని డిప్యూటీ కలెక్టర్ సోమవారం రోజున తహశీల్దారు మోహన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. సమయం తక్కువ ఉన్నందున సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ కలెక్టర్ ఆదేశించారు. డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దారు మోహన్ కుమార్ కలగళ్ల గ్రామంలోని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని పనితీరును తహశీల్దారు మోహన్ కుమార్ బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియ నేటితో ముగిపోతున్నందున ప్రతి ఓటరు ధ్రువీకరణ పూర్తి చేసుకోవాలని తహశీల్దారు కోరారు. వెరిఫికేషన్ చేయని వారి పేర్లు ఓటర్ల జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత బి ఎల్ ఓ లను మరియు బిఎల్ఏ లను లేదా ఎన్నికల అధికారిని సంప్రదించి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు మోహన్ కుమార్, ఎంపీడీవో కుల్లాయి స్వామి బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, పాల్గొన్నారు

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు



యాడికి, జూలై 13 ( అనంత ప్రభ)

అత్యంత అరుదైన పవిత్ర కలయికగా భావించే సోమవారం ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి ఒకే రోజున రావడంతో యాడికి మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ విశిష్ట యోగంలో పరమశివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే నూరు శివరాత్రుల పూజ చేసినంత పుణ్యఫలం లభిస్తుందని, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా సకల పాపాలు తొలగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు సిద్ధిస్తాయని ఆలయ పురోహితులు తెలిపారు. ఈ సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని శ్రీ విజయాంబికా సమేత భైరవలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, రుద్రాభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మండలంలోని ఇతర శివాలయాల్లో కూడా ఇదే విధంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, రోజంతా శివనామస్మరణతో ఆలయాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి

## పంట నష్టాలకు భరోసా.. ఫసల్ బీమాలో రైతులంతా నమోదు చేసుకోవాలి



ఆదోని, జూలై 13 (అనంత ప్రభ)

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు ఆర్థిక రక్షణ కల్పించే అత్యంత కీలకమైన పథకమని రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అన్నారు. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పథకంలో తమ పంటలను నమోదు చేసుకోవాలని సూచించారు. రైతే దేశానికి వెన్నెముక అని, రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. రైతు పండించిన పంటపైనే దేశ ప్రజల జీవనం ఆధారపడి ఉంటుందని, అందుకే రైతు భద్రతకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేస్తోందన్నారు. పంట నష్టం సంభవించినప్పుడు అర్హులైన రైతులకు ప్రభుత్వాల ద్వారా పరిహారం అందే అవకాశముంటుందని వివరించారు. ప్రతి రైతు తన గ్రామ సచివాలయం, మీ సేవా కేంద్రం లేదా పంట రుణం తీసుకున్న బ్యాంకులో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పంటలకు బీమా రక్షణ కల్పించుకోవాలని మాన్వి దేవేంద్రప్ప పిలుపునిచ్చారు.

## పవిత్ర రామాలయం చెత్తకుప్పగా మారింది.. చర్యలు ఎప్పుడు?




ఆదోని, జూలై 13 (అనంత ప్రభ)

పెద్దతుంబలం గ్రామంలోని మహిమగల శ్రీ కోదండ జానకీ రామాలయం దక్షిణ భారతదేశంలో నక్షత్రాకార నిర్మాణంతో ప్రసిద్ధి చెందిన ఆలయంగా పేరుగాంచింది. అయితే ఆలయం ముందు, పక్క ప్రాంతాల్లో చెత్త దిబ్బలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆలయానికి వచ్చే భక్తులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్త వేయవద్దని పంచాయతీ అధికారులు, పోలీసులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ కొందరు వాటిని లెక్కచేయకుండా ఆలయ పరిసరాల్లోనే చెత్తను వేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా మురుగునీరు నిల్వ ఉండి, పందులు సంచరిస్తూ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీంతో అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పవిత్రతను కాపాడేందుకు చెత్త వేస్తున్న వారిపై పంచాయతీ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిసరాలను వెంటనే శుభ్రం చేసి భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని గ్రామ ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

ఇంకా హైలెట్‌గా కావాలంటే ఇవి కూడా బాగుంటాయి:

ఆలయ పవిత్రతకు చెత్త ముప్పు

రామాలయం వద్ద దుర్వాసన.. భక్తుల ఆవేదన

చెత్త దిబ్బల మధ్య రామాలయ దర్శనం

ఆలయ పరిసరాలు అపరిశుభ్రం.. చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

## డి సి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేరమెట్ల ఎల్లన్న



అనంత, జులై 13 (అనంత ప్రభ)

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఫోరం అధ్యక్షులు నేరిమెట్ల ఎల్లన్న సోమవారం రోజున డి సి ఓ కార్యాలయం ముందు ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా గురుకుల పాఠశాలలు నెలకొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డి సి ఓ ను ఆదేశించారు.

## స్వర్ణ గ్రామ సచివాలయం -1 లో ఓటర్ జాబితా ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీవో



కూడేరు, జులై 13 (అనంత ప్రభ)

కూడేరు గ్రామం నందు సోమవారం రోజున స్వర్ణ గ్రామం సచివాలయం -1 లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ జాబితాను ఎంపీడీవో కుల్లాయి స్వామి పరిశీలించారు. సర్ కార్యక్రమం నేటితో ముగియబోతున్నందున బి ఎల్ ఓ, మరియు బిఎల్ఓఏలు ఓటర్ జాబితా వెరిఫికేషన్ ప్రక్రియ సమర్థవంతంగా పూర్తి చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి, బి ఎల్ ఓ రామేశ్వరమ్మ, వహీదా, తెదేపా నాయకులు టిడిపి , పి ఎస్ సి చైర్మన్ ఆర్ జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్, కొత్తపల్లి ముని, బి ఎల్ ఎ లు ఎడమల ధనంజయ, డీలర్ శివ, తదితరులు పాల్గొన్నారు

## శింగనమల మండలం చిలేపల్లి వంక నుంచి అక్రమ ఇసుక పై దాడులు నిర్వహించిన ఎస్ ఐ ప్రసాద్



శింగనమల, జులై 13 (అనంత ప్రభ)

మండలంలో చీలేపల్లి గ్రామ సమీప ఏరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ టిప్పర్ జెసిపిల పై దాడులు నిర్వహించారు అనంతరం వాటిని శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు శింగనమల ఎస్ ఐ ప్రసాద్ తెలిపారు అనంతరం ఎస్ ఐ ప్రసాద్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక ఎర్ర మట్టి వంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తే ఎటువంటి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

అలానే గ్రామాలలో గొడవలు పేకాట మట్కా అక్రమ మద్యం లాంటి కార్యకలాపాలు జరుగుతుంటే శింగనమల పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ ఇసుక దాడులలో ఏ ఎస్ ఐ అశోక్ కుమార్, కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుల్ గణేష్ సిబ్బంది

## మలుపు వద్ద అదుపుతప్పిన కారు



యాడికి జూలై 13 (అనంత ప్రభ)

యాడికి మండలంలోని యాడికి,వేములపాడు ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. కొట్టాలపల్లి సమీపంలోని ప్రమాదకర మలుపు వద్ద కారు అదుపుతప్పి వంతెనపై నుంచి వంకలోకి దూసుకెళ్లింది. కడప జిల్లా కోడూరుకు చెందిన అవినాష్‌రెడ్డి యాడికిలోని బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. కారులో ఇరుక్కుపోయిన అవినాష్‌రెడ్డిని స్థానికులు ఎంతో శ్రమించి బయటకు తీసి వెంటనే తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

AP 4PG 14- 7- 2026 TUESDAYqxp_Layout 1 14-07-2026 08:44 AM Page 3



## విధి నిర్వహణలో జర్నలిస్టుకు బెదిరింపులు



ఆదోని, జూలై 13 (అనంత ప్రభ)
అక్రమ రేషన్ బియ్యం నిల్వలు, రవాణాపై సమాచారం అందడంతో వార్తా సేకరణ కోసం వెళ్లిన ఓ స్థానిక జర్నలిస్టుకు బెదిరింపులు ఎదుర-య్యాయనే ఆరోపణలు వెలువడ్డాయి. స్థానికంగా ఓ గోడౌన్‌లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి, ఆటోల ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో జర్నలిస్టు అక్కడికి వెళ్లి వీడియో చిత్రీకరణ చేసినట్లు తెలిపారు. అనంతరం కొందరు వ్యక్తులు ఫోన్ ద్వారా, అలాగే ఇంటికి వస్తామని హెచ్చరిస్తూ తీవ్ర పదజాలంతో బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై బాధిత జర్నలిస్టు ఆదోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనకు రక్షణ కల్పించడంతో పాటు బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను బెదిరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి



శింగనమల, జూలై 13 (అనంత ప్రభ)
ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి వారి సొంతింటి కలను సాకారం చేయాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కమిటీ గౌరవాధ్యక్షులు ఆర్.మునెప్పపాత్రికేయులు తహశీల్దార్ పి.శేషారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. జర్నలిస్టులు.మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కావున ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, గృహ వసతి కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల మృతి చెందిన పాత్రికేయుడు నగేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని తహశీల్దార్ తో పాటు ఎంపిడిఒ భాస్కర్, ఏవో అన్వేష్ కుమార్, ఇతర అధికారులకు విన్నవించారు. కార్యక్రమం లో మండల కమిటీ అధ్యక్షుడు పి.ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు సాంబ, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, కోశాధికారి ముత్యాలప్ప, నరేష్, మంజునాథ్, రామాంజనేయులు, పెద్దన్న శంకర, , తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జనసేన ప్రత్యేక పూజలు



ఆదోని, జూలై 13 (అనంత ప్రభ)
జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుడి భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని యథావిధిగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆదోనిలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో జనసేన శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ ఆదోని ఇన్‌చార్జి మల్లప్పన్న ఆదేశాల మేరకు పార్టీ నాయకుడు పులి రాజు ఆధ్వర్యంలో 51 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్‌కు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, మరింత శక్తి, ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగేందుకు భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గాజుల రాజశేఖర్, రేణు వర్మ, రాజేశ్వరమ్మ, తహేర్ వలి, పి.ఎస్. జయరాం, శ్రీనివాసులు, ఏ.వి. వెంకటేష్, వెంకీ, విక్రమ్, మంచాల రాజు, ఉరుకుంద, ఈరన్న, నామాల శ్రీకాంత్, వాలేకర్ విజయ్, అజయ్, కళ్యాణ్, ఇమ్రాన్ ఖాన్, వలి భాషతో పాటు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే భవనానికి స్థలం కేటాయించాలి




ఆదోని, జూలై 13 (అనంత ప్రభ)
ఆదోని పట్టణంలో మహాత్మా జ్యోతిబా పూలే భవనం నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించి, ప్రభుత్వ నిధులతో భవన నిర్మాణం చేపట్టాలని ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి సోమవారం వినతిపత్రం అందజేశారు. భవనంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం, మహిళా సంఘాల సమావేశాల కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆదోని నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాలకు సొంత సమావేశ భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కేంద్ర ప్రాంతంలో ప్రభుత్వ భూమిని కేటాయించి జ్యోతిబా పూలే భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కురువ కార్పొరేషన్ అండ్ డెవలప్‌మెంట్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, ఆదోని డివిజన్ ఉపాధ్యక్షుడు కత్తి హనుమంతరావు, నరసింహులు, కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, ఆలూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జయరాముడు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ ఈబీ దేవి గారు కడపకు బదిలీ



అనంతపురం, జూలై 13 (అనంత ప్రభ)
(డీఎంహెచ్) డాక్టర్ ఈబీ దేవి బదిలీ అయ్యారు. ఈమెను కడపలోని 300 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సీఎస్ ఆర్ఎంఓగా బదిలీ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం డీఎంహెచ్ఐగా శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అల్లూర్ సీహెచ్సీలో వైద్యులుగా పని చేస్తున్న డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. అదేవిధంగా అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి సీఎస్ ఆర్ఎంఓగా తిరుపతి జిల్లా తడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పని చేస్తున్న డాక్టర్ ఓ. శ్రీనివాసరెడ్డిని నియమించారు.

## ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తొలగిన మురుగు



అనంతపురం, జూలై 13 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు పెరిగి ప్రధాన రహదారిలో వచ్చే మురుగు నీరు మొత్తం ఆసుపత్రి ప్రాంగణంలోకి వెళ్లి పందులకు నిలయంగా మారిపోయి ఉండేది.కుందుర్పి పర్యటన కోసం వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడి పరిస్థితి చూసి ఎందుకు ఇలా ఇంత అధ్వానంగా ఉందొ అడిగి తెలుసుకుని అక్కడ పరిస్థితి మారాలంటే ఏమి చేయాలో స్థానిక నాయకులతో మాట్లాడి తెలుసుకున్నారు..ముందు ప్రధాన రహదారి నుంచి మురుగు ఆసుపత్రి ప్రాంగణంలో రాకుండా డ్రైనేజి ఏర్పాటు చేశారు..అనంతరం ఆసుపత్రి ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు తొలగించి ఏకంగా 150 టిప్పర్లు మట్టిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు తన స్వంత నిధులతో తోలించి చదును చేసి నేడు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు..దీంతో కుందుర్పి మండలంలోని ఆసుపత్రికి వచ్చే రోగులే కాకుండా మండల ప్రజలు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.









## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్




క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు - ముప్పావు కప్పు
మినపప్పు - అర కప్పు, కొత్తిమీర తరుగు - పావు కప్పు
పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు -రుచికి సరిపడా
నీళ్లు - తగినన్ని, నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ - పావు కప్పు, ఉల్లిపాయ - ఒకటి

తయారీ ఇలా
1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...
క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజ్కెమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.
పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

## ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!

చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ - ఆఫ్ మాస్కులు వాడుతూ ఉంటారు. పీల్ - ఆఫ్ మాస్కులు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహా-యపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, యాక్టివేటెడ్ చార్‌కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్య ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్-ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా



AP 4PG 14- 7- 2026 TUESDAYqxp_Layout 1 14-07-2026 08:44 AM Page 4



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదుర్రై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'హఎజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

**ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్**

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

**ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్**

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

**ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం**

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి**

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్దురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్దురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్దురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్ట్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com